manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

సంపుటి 03 , సంచిక : 22, బుధవారం 07 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971



మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు.

ఇంటర్నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్–అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి (ణశీఱుశ్రీఎ ఎతీబఎజూ ఖఅఎ చ్ఛీతీవఅఎఱ్ఛీ వీశీఎఱ). సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ (ఖవఙఱఅ =బఎఎ) అన్నారు. ఇటీవల అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రడ్.. భారత్, ట్రంప్ ప్రభుత్వం మధ్య చర్చలు చురుకుగా కొనసాగుతున్నాయని, అంతిమ ఫలితం ఇద్దరు నాయకుల మధ్య రాజకీయ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.

ట్రంప్‌నకు భారత్ పట్ల ఉన్న సానుకూల దృక్పథం కారణంగా, అనేక ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని రడ్ పేర్కొన్నారు (×అఎఱ్ఛు ఖూ తీవశ్రీఘ్ఱశీఅం). అలాగే రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలో ప్రాణనష్టం తీవ్ర స్థాయికి చేరుకుందని, దౌత్య పరిష్కారానికి దోహదపడేందుకు భారతదేశం



మాజీ మావోయిస్టులను

తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత



భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ప్రపంచ బ్యాంకు తన సానుకూల అంచనాలను వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (ఖీ27) గాను భారత జీడీపీ వృద్ధి రేటు అంచనాను 7.1 శాతానికి పెంచుతున్నట్లు మంగళవారం వెల్లడించింది. గత ఏప్రిల్‌లో ఈ వృద్ధి అంచనా 6.6 శాతంగా ఉండగా, తాజాగా దానిని 0.5 శాతం మేర సవరించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (క్యూ1) వృద్ధి రేటు అంచనాలను మించి 7.8 శాతంగా నమోదు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన తాజా 'ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్' నివేదికలో స్పష్టం చేసింది.

గత ఆర్థిక సంవత్సరంలో (ఖీ26) బలమైన పెట్టుబడులు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం కారణంగా వృద్ధి రేటు 7.8 శాతానికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇదే ఒరవడి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతోందని, వృద్ధికి ప్రైవేట్ వినియోగమే

ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్..

100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!



- దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్
- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు
- హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు
- దుబాయ్, ఇతర దేశాల్లోని నేరగాళ్లతో సంబంధాలపై అధికారుల ఆరా

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు

ఇందిరమ్మ టవర్స్ కాంట్రాక్టర్లకు

ప్రత్యేక ప్రోత్సాహకాలు మంత్రి పొంగులేటి



సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 6 సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (ఎవశ్రీఖఅస్త్రుఱు వీఱఅఱర్‌వతీ ఎశీఅస్త్రబశ్రీవ్ఱ ఎతీఱఅఱఱుం =వఎఎఎ) స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఏడాదిలోపే వీటిని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం వేగవంతం చేసే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో ఇళ్ల కోసం 7 వేల మందికి పైగా దరఖాస్తు చేశారని.. వీరిలో 5,218 మందిని అర్హులుగా గుర్తించామని మంత్రి పొంగులేటి తెలిపారు. బహిరంగ లక్కీ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను

హైదరాబాద్ కేబీఆర్ చుట్టూ స్టీల్ ఫ్లైఓవర్లు..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ కేబీఆర్ చుట్టూ స్టీల్ ఫ్లైఓవర్లు.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ కేబీఆర్ చుట్టూరా నిర్మించనున్న స్టీల్ ఫ్లైఓవర్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్-- ముఫ్ఫకం జా ఇంజినీరింగ్ కాలేజ్ ఫ్లైఓవర్ పనులను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించింది.

హైదరాబాద్, అక్టోబరు 6 హైదరాబాద్ కేబీఆర్ చుట్టూరా నిర్మించనున్న స్టీల్ ఫ్లైఓవర్లపై తెలంగాణ ప్రభుత్వం (ఎవశ్రీఖఅస్త్రుఱు +శీఙవతీఅఎవఱ్) కీలక నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్-- ముఫ్ఫకం జా ఇంజినీరింగ్ కాలేజ్ ఫ్లైఓవర్ పనులను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించింది. బంజారాహిల్స్, చీఖీజూ, ఎఎ9

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్ సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్ ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు

దుబాయ్, ఇతర దేశాల్లోని నేరగాళ్లతో సంబంధాలపై అధికారుల ఆరా సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

ఇందిరమ్మ టవర్స్ కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు: మంత్రి పొంగులేటి

సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 6 సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (ఎవశ్రీఖఅస్ఖుఅఖు వీఅఅఅర్‌వతీ ్రాశీఅస్ఖబశ్రీవీఅ ాతీఅఅఅఖుం =వనఎఎ) స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఏడాదిలోపే వీటిని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం వేగవంతం చేసే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని పేర్కొన్నారు.కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో ఇళ్ల కోసం 7 వేల మందికి పైగా దరఖాస్తు చేశారని.. వీరిలో 5,218 మందిని అర్హులుగా గుర్తించామని మంత్రి పొంగులేటి తెలిపారు. బహిరంగ లక్కీ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేశామని స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్‌లో మూడు విడతల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని వివరించారు. ప్రస్తుతం 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు.పేదల సొంతింటి కలను కార్యరూపంలోకి తెస్తున్నాం..ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపడతామని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. లబ్ధిదారులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. పేదల సొంతింటి కలను కార్యరూపంలోకి తెస్తున్నామని అన్నారు. 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు.ఇంటర్నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్-అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి (ణశీఱుశ్రీఎ ుతీబఎజూ ఖఅఎ ఛ్ఱితీవఅఎతీఱు వీశీఎఱ). సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ (ఖవజఱఅఅ =బఎన) అన్నారు. ఇటీవల అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రడ్.. భారత్, ట్రంప్ ప్రభుత్వం మధ్య చర్చలు చురుకుగా కొనసాగుతున్నాయని, అంతిమ ఫలితం ఇద్దరు నాయకుల మధ్య రాజకీయ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.ట్రంప్‌నకు భారత్ పట్ల ఉన్న సానుకూల దృక్పథం కారణంగా, అనేక ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని రడ్ పేర్కొన్నారు (×అఎఱు ఖూ తీవశ్రీఖ్ఱుశీఅం). అలాగే రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలో ప్రాణనష్టం తీవ్ర స్థాయికి చేరుకుందని, దౌత్య పరిష్కారానికి దోహదపడేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను తాను స్వాగతిస్తున్నానని రడ్ పేర్కొన్నారు. అలాగే జైశంకర్‌ను ప్రపంచవ్యాప్తంగా మంచి సంబంధాలున్న విదేశాంగ మంత్రిగా అభివర్ణించారు.

మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్యతెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హైదరాబాద్ కేబీఆర్ చుట్టూ స్టీల్ ఫ్లైఓవర్లు.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ కేబీఆర్ చుట్టూరా నిర్మించనున్న స్టీల్ ఫ్లైఓవర్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్-- ముఫ్ఖకం జా ఇంజినీరింగ్ కాలేజ్ ఫ్లైఓవర్ పనులను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించింది.

హైదరాబాద్, అక్టోబరు 6 హైదరాబాద్ కేబీఆర్ చుట్టూరా నిర్మించనున్న స్టీల్ ఫ్లైఓవర్లపై తెలంగాణ ప్రభుత్వం (ఎవశ్రీఖఅస్ఖుఅఖు +శీజవతీఅఎవత్) కీలక నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్-- ముఫ్ఖకం జా ఇంజినీరింగ్ కాలేజ్ ఫ్లైఓవర్ పనులను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించింది. బంజారాహిల్స్, చీఖీజూ, ఎఒ9 జంక్షన్ పనులపై పాత ఆర్డర్లను రద్దు చేసింది. కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్‌కు (ఖచీ= జశీఱర్‌తీబఖీఅశీఅం) గతంలో ఇచ్చిన పనుల ఉత్తర్వులను రద్దు చేసింది. ప్యాకేజీ-1లో పనుల పరిధిలో భారీ మార్పులు చేపట్టింది. రూ.580 కోట్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.365.85 కోట్లకు సవరించింది.ప్యాకేజీ-2 పనుల పరిధి, ప్రాంతంలోనూ తెలంగాణ సర్కార్ మార్పులు చేసింది. రూ.510 కోట్లకు బదులుగా రూ.349.31 కోట్లకు సవరించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్ఖకం జా ఇంజినీరింగ్ కాలేజ్ వరకు కొత్త ఫ్లైఓవర్‌ను డిజైన్ చేసింది. మార్పులు చేసిన ప్రతిపాదనలను జ్యూజ కమిటీ-××× ముందు పెట్టేందుకు అనుమతి ఇచ్చింది. ఫ్లైఓవర్ల పనులపై జీహెచ్ఎంసీ చర్యలకు ప్రభుత్వం ర్యాటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నంబర్ -927ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది.

దూసుకెళుతున్న భారత ఆర్థిక వ్యవస్థ.. 7.1 శాతంగా వరల్డ్ బ్యాంక్ ప్రకటన

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనా పెంపు ఏప్రిల్‌లో 6.6 శాతంగా అంచనా వేసిన ప్రపంచ బ్యాంకు

తొలి త్రైమాసికంలో వృద్ధి 7.8 శాతంగా నమోదు కావడంతో అంచనాల సవరణ పారిశ్రామిక రంగం బలంగా ఉండగా, వ్యవసాయ రంగంపై రుతుపవనాల ప్రభావంప్రైవేట్ వినియోగం, ఎగుమతులు వృద్ధికి కీలక చోదకాలుగా ఉంటాయని వెల్లడి

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ప్రపంచ బ్యాంకు తన సానుకూల అంచనాలను వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (ఖీ27) గాను భారత జీడీపీ వృద్ధి రేటు అంచనాను 7.1 శాతానికి పెంచుతున్నట్లు మంగళవారం వెల్లడించింది. గత ఏప్రిల్‌లో ఈ వృద్ధి అంచనా 6.6 శాతంగా ఉండగా, తాజాగా దానిని 0.5 శాతం మేర సవరించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (క్యూ1) వృద్ధి రేటు అంచనాలను మించి 7.8 శాతంగా నమోదు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన తాజా 'ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్' నివేదికలో స్పష్టం చేసింది.

గత ఆర్థిక సంవత్సరంలో (ఖీ26) బలమైన పెట్టుబడులు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం కారణంగా వృద్ధి రేటు 7.8 శాతానికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇదే ఒరవడి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతోందని, వృద్ధికి ప్రైవేట్ వినియోగమే ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుందని విశ్లేషించింది. వీటికి తోడు, అంచనాల కంటే మెరుగ్గా రాణిస్తున్న ఎగుమతులు కూడా ఆర్థిక వృద్ధికి మరింత ఊతమిస్తాయని వివరించింది.రంగాల వారీగా విశ్లేషిస్తే, పారిశ్రామిక రంగం ముందస్తు అంచనాలను మించి రాణిస్తోందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. తొలి త్రైమాసికంలో విద్యుత్ రంగం 9.3 శాతం, మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలు 7.2 శాతం వృద్ధిని సాధించాయి. అయితే, నైరుతి రుతుపవనాల లోటు కారణంగా వ్యవసాయ రంగం పనితీరు కొంత బలహీనంగా ఉండే అవకాశం ఉందని నివేదిక హెచ్చరించింది. ఆగస్టు వరకు వర్షపాతం తక్కువగా నమోదు కావడం గ్రామీణ డిమాండ్‌పై స్వల్ప ప్రభావాన్ని మూపవచ్చని అభిప్రాయపడింది.

అంతర్జాతీయ అనిశ్చితుల దృష్ట్యా ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం పడవచ్చని, ఫలితంగా ప్రభుత్వ వ్యయం కొంత మేర తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అయినప్పటికీ, పటిష్ఠమైన ప్రభుత్వ పెట్టుబడులు, అనుకూల ఆర్థిక విధానాలు ఈ లోటును భర్తీ చేస్తాయని విశ్లేషించింది. సేవల రంగంలో సైతం వృద్ధి పటిష్ఠంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో వెల్లడించింది.

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు.బీఎల్ఓలు

ఇంటింటికీ వెళ్లి నోటీసులు, దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి.

ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలిలి

70 శాతం పనులు పూర్తి చేసినందుకు ప్రత్యేక అభినందనలు : ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 07:

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లపై చట్టబద్ధమైన విధానాలను అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి మాట్లాడుతూ

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చే ఓటర్లకు దరఖాస్తుల విధానం, అవసరమైన పత్రాలు, నోటీసులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలియజేసి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని అభినందించారు. అలాగే మిగిలిన 30 శాతం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రానున్న దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో చివరి నిమిషంలో పనులపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు ప్రణాళికతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. చివరి నిమిషంలో హడావుడిగా పనులు చేపట్టడం వల్ల పొరపాట్లు జరిగే అవకాశం ఉన్నందున ముందుగానే పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంలో సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలని, అన్ని గణాంకాలు, వివరాలు పరస్పరం సరిపోలే విధంగా రీకన్సిలియేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ చట్టబద్ధమైన బాధ్యతతో కూడుకున్నదని, భవిష్యత్తులో ఏదైనా పరిశీలన లేదా న్యాయపరమైన సమీక్షకు గురయ్యే అవకాశం ఉన్నందున రికార్డుల నిర్వహణలో అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు.

ఓటర్ల పేర్ల తొలగింపు ప్రక్రియ అత్యంత సున్నితమైన అంశమని, ప్రతి డిలీషన్‌ను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే చర్యలు చేపట్టాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. సంబంధిత వ్యక్తులకు చట్టబద్ధమైన నోటీసులు అందించి, అవసరమైన సందర్భాల్లో విచారణకు తగిన సమయం కల్పించిన తరువాత మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చేందుకు ఫారం-6 ద్వారా వచ్చిన దరఖాస్తులను కూడా సమయానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఒకే ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో డిలీషన్లు లేదా ఇంక్లూజన్లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లయితే వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేసిన నోటీసులు సంబంధిత వ్యక్తులకు సక్రమంగా అందేలా ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నోటీసుల పంపిణీ, దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ పనుల పురోగతిపై ప్రతిరోజూ ఫాలోఅప్ నిర్వహించాలని తెలిపారు. సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. బీఎల్ఓలతో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల భాగస్వామ్యంతో ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి నోటీసుల పరిశీలన, సంబంధిత పత్రాల స్వీకరణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లను అవసరం లేకుండా కార్యాలయాలకు పిలిపించకుండా, సాధ్యమైనంత వరకు వారి ఇళ్ల వద్దనే వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలను స్వీకరించాలని సూచించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండెన్సీ తదితర అంశాలపై తాజా పురోగతి వివరాలను పారదర్శకంగా తెలియజేయాలని సూచించారు.

ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు.

రానున్న పండుగల సెలవులను దృష్టిలో ఉంచుకుని మిగిలిన పనులను ముందుగానే ప్రణాళిక చేసుకుని వేగవంతం చేయాలని, చివరి నిమిషంలో హడావుడి లేకుండా నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మణి సాక్షి MANISAKSHI నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు తెలుగు దినపత్రిక

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య ను ఘనంగా సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాషా...

మెట్ పల్లి (మణిసాక్షి) అక్టోబర్ 07:





జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మెట్‌పల్లికి చెందిన మహమ్మద్ ఖుతుబోదీన్ పాషా ధర్మపురిలోని అడ్లూరి లక్ష్మణ్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత లభించేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను. డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్యను ఖుతుబోదీన్ పాషా ఘనంగా సన్మానించారు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ గాజంగి నందయ్యను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రధాన కార్యదర్శి పాషా కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కార్యదర్శి ఏలేటి వినోద్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రోడ్డ రాజకుమార్ సెక్రటరీ ఆమేర్ సెక్రెటరీ జాఫర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల ప్రశాంత్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

ఎన్ పి ఆర్ డి దివ్యంగుల సంఘం చలో హైదరాబాద్ ఉచిత బస్ పాస్ కోసం ధర్నాని విజయవంతం చేద్దాం.....

నారాయణపేట జిల్లా మాగునూరు (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 7



:మాగనూరు మండల కేంద్రంలోవికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి. సంఘం రాష్ట్ర జిల్లా పిలుపు మేరకు ధర్నా పోస్టర్ ను మాగనూర్ మండల కేంద్రం లో విడుదల చేయడం జరిగింది. ఈ ధర్నా ను ఉద్దేశించి మండల ఎన్ పి ఆర్ డి. సంఘము అధ్యక్షులు బాబులి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు గడిచిన మెనూఫెస్టో లో ఉన్న ఆరు గ్యారంటీ లో వికలాంగులకు 6000/-వేల పెన్షన్ ఇప్పటి వరకు అమలు కాలేదు. అలానే వికలాంగులకు అన్ని శాఖ లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని. 2026 క్యాలెండర్ ప్రకారం 21 రకాల వైకల్యం అమలు చేయాలని అర్హులైన వికలాంగులకు పెన్షన్స్ మంజూరు చేయాలని.రిన్వాల్ సర్టిఫికెట్లకు ప్రత్యేక సదరం క్యాంప్ ఏర్పాటు చేయాలని వికలాంగులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చినా హామీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఇప్పటివరకు ఊసే లేదు కనుక వికలాంగులకు వెంటనే ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో అక్టోబర్ 8న హైదరాబాద్ లో జరిగే ఆర్టీసీ బస్ భవన్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని అందుకు ప్రతి ఒక్క దివ్యంగులు వెళ్లాలని వెళ్లి ఆ ధర్నా విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అందుకు సంబంధించిన ధర్నా పోస్టర్ మండల కేంద్రం లో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి. సంఘం మండల కార్యదర్శి రవి. వెంకటయ్య. నర్సిములు, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.....

సేవాభావంతో పనిచేయండి.. ప్రజల విశ్వాసం పొందండి

సేవాభావమే ఉద్యోగ జీవితంలో అసలైన సంపదడబ్బు కంటే నిజాయితీ, ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

కొత్తగా నియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం.....

హైదరాబాద్:-(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 7:



పభుత్వ ఉద్యోగం అంటే కేవలం ఒక పదవి కాదని, ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశమని రాష్ట్రరెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రూప్-1 ద్వారా నియమితులైన శిక్షణ పొందిన అనంతరం వివిధ జిల్లాలకు నూతనంగా నియమితులైన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్లు డి. మౌనికారాణి (నల్గొండ), సయ్యద్ యూసఫ్ ఆలీ(ఎంవిఐ- నల్గొండ), షగుఫ్తా ఫిర్‌దౌస్ (వరంగల్) డి. సందీప్ కుమార్ (సంగారెడ్డి), బొంగు మాధవ్(హైదరాబాద్- సౌత్), పి.దీపక్ (మహబూబ్‌నగర్) మంగళవారం నాడు సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ శాఖ నేరుగా ప్రజల ఆస్తులు, భూములు, ఆర్థిక వ్యవహారాలతో ముడిపడి ఉన్నందున అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.మీరు యువకులు.. మీకు చాలా సర్వీస్ ఉంది. మీ పని తీరుతోనే మీకు మంచి పేరు వస్తుంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా దృక్పథంతో పనిచేయండి. మీ కెరీర్‌లో డబ్బు ఒక్కటే ప్రధానం కాదు.. మీపై ప్రజలకు ఉండే నమ్మకం, మీ క్రెడిబిలిటీనే మీకు అసలైన సంపద అని మంత్రి వారికి సూచించారు.

నిజాయితీగా, పారదర్శకంగా పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, నిబంధనల పరిధిలో వేగంగా పరిష్కారాలు చూపాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలుఅందించాలన్నారు.ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలు తమ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి గౌరవంగా, సహాయకారిగా వ్యవహరించాలని అన్నారు.

ఆలయ అభివృద్ధి విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్,.....

రాజన్న జిల్లా:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 7

:వేములవాడ ఆలయ అభివృద్ధి విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభా కర్ ఆదేశించారు. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, తో కలిసి సిరిసిల్ల కలెక్టరేట్లో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..చరి త్రలో నిలిచిపోయేలా రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన సూచించారు.

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని భవిష్యత్‌లో కనీసం 100 సంవత్సరాల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాజన్న ఆలయ అభి వృద్ధికి అవసరమైన నిధులు కేటాయిం చామని తెలిపారు. మంజూరైన నిధుల తో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగ వంతం చేస్తున్నామని చెప్పారు. వేముల వాడకు ఇంకా అవస రమైన అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, అవ సరమైన నిధులను సమకూర్చుకుని పెండింగ్ పనులన్నిం టినీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు, రోడ్డు లెవెల్స్, నిర్మాణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నా మని మంత్రి వివరించారు.



సింగరేణి కార్మికులకు దసరా కానుక!....

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 07

:దసరా, దీపావళి పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి ప్రోత్సా హకం కింద అర్హులైన ప్రతి కార్మికుడికి రూ. 1,10,250 చొప్పున బోనస్ చెల్లించనున్న ట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధికా రికంగా వెల్లడించారు. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదంటూ కిషన్ రెడ్డి.. ఎక్స్ వేదికగా కొనియాడా రు.

సింగరేణి అనేది బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదని.. తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారమం టూ కేంద్రమంత్రి పేర్కొన్నారు.భూగర్భంలో అహోరాత్రు లు శ్రమిస్తూ దేశానికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెలుగు లు పంచుతున్న సింగరేణి కార్మికుల కృషి వెలకట్టలేనిదని వివరించారు. గతేడాది చెల్లించిన రూ. 1,03,000 కంటే ఈసారి బోనస్ మొత్తాన్ని పెంచారు. కాగా.. సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ. 60,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.



ఇండియా మిత్రపక్షాల సంయుక్త ఆధ్వర్యంలో ఓటు బచావో దేశ్ బచావో" కార్యక్రమం మీద రౌండ్ టేబుల్ సమావేశం...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 7:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎఐసిసి పిలుపుమేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులు గాజంగి. నందయ్య ఆధ్వర్యంలో

ఇండియా మిత్రపక్షాల సంయుక్త ఆధ్వర్యంలో ఓటు బచావో దేశ్ బచావో" కార్యక్రమం మీద రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ ఏ విధంగా జరుగుతుందో ప్రజలకు తెలియజేయాలని ఇండియా కూటమి మిత్రపక్షాలు కలసికట్టుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని బట్ట బయలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగ రెడ్డి, సిపిఐ. జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సిపిఎం. కార్యదర్శి సులోచన, చౌదరి, ఏఐఎస్ఎఫ్. సెక్రటరీ అక్రమ్,పీసీసీ సెక్రటరీ బండ శేంకర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా, ఎన్నారై సెల్ చాంద్ పాస, టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ఎఐ సెల్ అధ్యక్షులు దుమల. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

పెద్దపల్లి జిల్లా/ధర్మారం, (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 07:



ధర్మారం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నిధి నుండి మంజూరైన 108 మంది లబ్ధిదారులకు రూ.37.58 లక్షల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్. ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి నర్సింగాపూర్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 07:

మంగళవారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎస్ఐఆర్ (ꟻ×=) ప్రక్రియకు సంబంధించి ఇ – రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ప్రత్యక్షంగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించారు. బీఎల్ఓలను ప్రత్యక్షంగా కలిసి, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, ఓటర్ల వివరాల పరిశీలన, ఇంటింటి సర్వే, ఫారాల స్వీకరణ, ఓటర్ల నుంచి సేకరించిన వివరాలు తదితర అంశాలపై పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఓటర్ల వివరాల వెరిఫికేషన్ ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న అంశాలు తదితర విషయాలపై అబ్జర్వర్ ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ఓటర్లకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మండల తహసీల్దార్ హకీమ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి:ఎస్పీ అశోక్ కుమార్.

సైబర్ నేరాల దర్యాప్తు , కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్షా సమావేశం...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 7:



సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులను సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా పాటిస్తున్న సందర్భంగా, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎస్పీ . ఆవిష్కరించారు. పౌస్ . థింక్ . వెరిపై . అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే ఎఎఎవతీఎతీఅఎవ.స్వశీజ.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ , సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులపై మానవత్వం చాటుకున్న సిఐ కరుణాకర్...

జగిత్యాల(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 7



జగిత్యాల(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 7: జగిత్యాల జిల్లా కేంద్రంలోచేతుల్లో పుస్తకాలు పట్టుకుని బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. భిక్షాపాత్రలు పట్టుకుని రోడ్డుపై నిల్చున్న దృశ్యం చూసిన జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్‌ను కలచివేసింది. ఎండను సైతం లెక్కచేయకుండా తల్లిదండ్రులతో కలిసి భిక్షాటన చేస్తున్న నాలుగైదేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులను చూసిన జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ చలించిపోయారు. విధులకు వెళ్తున్న సమయంలో తహసీల్ చౌరస్తా వద్ద ఈ దృశ్యం ఆయన దృష్టికి రావడంతో వెంటనే వాహనాన్ని ఆపి చిన్నారుల వద్దకు వెళ్లారు. చిన్నారులను ఆప్యాయంగా చేరదీసిన సీఐ కరుణాకర్ వారితో కొద్దిసేపు ముచ్చటించి చదువుకుంటారా.. మిమ్మల్ని చదివిస్తా" అంటూ వారిలో భరోసా నింపారు. పోలీసు అధికారి వెంట వస్తామని చిన్నారులు చెప్పడంతో వారిని ఆటోలో ఎక్కించి సురక్షితంగా తరలించారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి, చిన్నారుల సంక్షేమం, విద్య, భద్రతకు సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టేలా చర్యలు ప్రారంభించారు. సాధారణంగా విధుల్లో భాగంగా వెళ్లిపోకుండా, చిన్నారుల పరిస్థితిని గమనించి వెంటనే స్పందించిన సీఐ కరుణాకర్ చొరవ అభినందనీయం. పోలీసు విధుల్లో నేర నియంత్రణతో పాటు సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా చిన్నారుల భద్రత, సంక్షేమంపై కూడా పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది.



జగిత్యాల డిపోలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారం బాణం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

- పిసిసి రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్ ప్రచారం...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 7:



జగిత్యాల ఆర్టీసీ డిపోలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం సోమవారం కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని పిసిసి రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్ డిపోలోని ప్రతి విభాగాన్ని సందర్శించి విస్తృతంగా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యదర్శి బండ శంకర్ మాట్లాడుతూ,గత పదేళ్లుగా ఆర్టీసీ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గత యూనియన్ పూర్తిగావిఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగభద్రతదక్కిందని గుర్తు చేశారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ఉన్న యూనియన్ అభ్యర్థులను బాణం గుర్తుపై ఓటేసి అత్యధికమెజార్టీతోగెలిపించాలనికార్మికులకుపిలుపునిచ్చారు. 2025 నూతన పే స్కేల్, తో పాటు ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కృషి చేస్తామన్నారు ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత,.డ్రైవర్లు, కండక్టర్లపై పని భారాన్ని తగ్గించేందుకు కృషిచేస్తామన్నారు. సెలవులు,పదోన్నతులసమస్యలనుపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని, కార్మికులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతిఅని,ఇచ్చినప్రతిహామీనినిలబెట్టుకుంటుందనితెలిపారు. ఈకార్యక్రమంలో డిపో సెక్రటరీ,నరేందర్ నాయక్, యూనియన్ నాయకులు, వాసు, వినయ్,రాజన్న,సందీప్,రమణ,లచ్చన్న,తదితర డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.